క్లుప్తంగా

## ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



ములుగు రూరల్ : మహిళలు ఆధ్యాత్మిక భావాన్ని నియమ నిష్టలతో ఆత్మచింతనను అలవర్చుకోవాలని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. శనివారం మహా శివరాత్రి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆనంద్ ఆర్ట్ క్రియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి జాగరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత దేశం విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమన్నారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సకినాల భవాని, ఆనంద్, భిక్షపతి, మహేష్, యశ్వంత్, నాగరాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య



వెంకటాపురం(కె): మండల పరిధిలోని చిరుతపల్లిలో కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..చిరుతపల్లి గ్రామానికి చెందిన కుర్సం సమ్మక్క(సరస్వతి)(25)కుటుంబ కలహాలతో ఇంట్లో ఉన్న పురుగులమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంకటాపురం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఏటూరునాగారం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పరామర్శ



ములుగు రూరల్ : మండలంలోని జంగాలపల్లికి చెందిన తొర్రి రాజయ్య, మేకల కరుణ, మడబోయిన చిన్న కనకయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ ఆదివారం పరామర్శించారు. ఈ మేరకు రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాలకు రూ. 3 వేలు ఆర్థికసాయం, 50 కిలోల బియ్యం అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మసగాని వినయ్‌కుమార్, ముడతనపల్లి మోహన్, గుండా మొగిలి, మోహన్ రెడ్డి, భూక్య అమర్‌సింగ్ తదితరులు ఉన్నారు.

## పోలీసుల తనిఖీలు



వాజేడు : మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై పేరూరు ఎస్సై రుద్రారపు హరీష్ ఆధ్వర్యంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు ఆదివారం వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు బ్యాగులను సోదాలు చేశారు. ప్రయాణికుల గుర్తింపుకార్డులను పరిశీలించి ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నది అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## వైద్య సిబ్బందికి గాయాలు

కాళేశ్వరం: మహాశివరాత్రి సందర్భంగా వైద్య సిబ్బంది మహదేవపూర్ మండల కేంద్రం నుంచి కాళేశ్వరానికి ఆదివారం ఆటోలో వస్తున్నారు. ఈ క్రమంలో గ్రావిటీ కెనాల్ వద్ద ఆటోను బస్సు ఢీకొట్టింది. దీంతో ఆటో అడవిలోకి దూసుకెళ్లింది. అందులో ప్రయాణిస్తున్న వైద్యసిబ్బంది ముగ్గురికి స్వల్పంగా గాయాలై సురక్షితంగా బయటపడ్డారు. కాళేశ్వరం చేరుకొని పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేసుకున్నారు. భారీ ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గణపురం: మండలంలోని చెల్పూరులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... చెల్పూరు పరిధిలోని పాపయ్యపల్లెకు చెందిన తాకంటి కు మార్ తన భార్య లతతో కలిసి ఆదివారం రాత్రి చెల్పూరుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పంది అడ్డు రావడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిపోవడంతో ఇద్దరికి తీవ్రగా యాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో హనుమకొండలోని ఆస్పత్రికి తరలించారు.

# ఘనంగా శివపార్వతుల కల్యాణం



వెంకటాపురం : ఉమాలింగేశ్వరస్వామి కల్యాణాన్ని, తిలకిస్తున్న భక్తులు



మంగపేట : దేవతామూర్తులకు కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

● భారీగా తరలివచ్చిన భక్తులు

మంగపేట : మండలంలోని వివిధ శైవక్షేత్రాల్లో శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఉమా చంద్రశేఖరస్వామి ఆలయ చైర్మన్ మైల నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవ క్రతువును శనివారం రాత్రి 10 గంటల నుంచి 12 గంటలకు ఆలయ పూజారి విస్సావఝ్జుల నరేష్‌శర్మ వేదమంత్రోచ్చరణ మధ్య శాస్త్రోక్తంగా జరిపించారు. మల్లూరు శ్రీ శంభులింగేశ్వరాస్వామి, రాజుపేట కొండలింగేశ్వరాస్వామి ఆలయాల్లో పూజారులు అనిపెద్ది నాగేశ్వర్‌రావు, వేణుమాధవ్, సూర్యనారాయణ శివపార్వతుల కల్యాణం నేత్రపర్వంతగా నిర్వహించారు. మండలంలోని చెరుపల్లికి చెందిన కోరుకొప్పుల సాంబయ్య, ఎల్లమ్మ కుటుంబ సభ్యులు రామగాని సురేష్, స్రవంతి దంపతులు నూతన పట్టువస్త్రాలు, అమ్మవారికి మంగళ సూత్రాలను అందజేశారు. అదేవిధంగా కమలాపురం గ్రామానికి చెందిన నల్లూరి పద్మారావు, సూర్యచంద్రప్రభ, రావుల సత్యం, కొమరగిరి కేశవరావు, సామ్రాజ్యం దంపతులు, కొండలింగేశ్వరాస్వామి ఆలయ చైర్మన్ నరేందర్‌రెడ్డి, సుమతి దంపతులు నూతన పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. కల్యాణ మహోత్సవానికి మండలంలో వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయాలు కిటకిటలాడాయి. కొండ లింగేశ్వరసామి ఆలయంలో భక్తులకు మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఎస్సై ఎస్‌కే తాహెర్‌బాబా ఆధ్వర్యంలో సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఎస్సైని ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ తోట రమేష్, డైరెక్టర్ నర్రా శ్రీధర్, మాజీ సర్పంచ్ వత్సవాయి శ్రీధర్‌వర్మ, మాజీ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ వల్లెపల్లి శివప్రసాద్, రమేష్, సద్గురు తదితరులు పాల్గొన్నారు.



మంగపేట : తలంబ్రాలు తీసుకొస్తున్న చైర్మన్ దంపతులు



వాజేడు: అయ్యవారిపేటలో..

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి వారి కల్యాణం శనివారం రాత్రి వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య కన్నులపండుగగా జరిగింది. రాత్రి 10 గంటలకు స్థానిక వేపచెట్టు సెంటర్‌లో ఎదుర్కోలు సన్నాహక కార్యక్రమం జరిపించారు. పలు ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తుల సమక్షంలో రాత్రి 11 గంటల నుంచి స్వామివారి కల్యాణాన్ని ఆలయ అర్చకులు మూర్తిశర్మ జరిపించారు.

వాజేడు : మండల పరిధిలోని జంగాలపల్లి, ప్రగళ్లపల్లి, అయ్యవారిపేట గ్రామాల్లో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఉత్సవాన్ని వీక్షించారు. కాకతీయుల కాలంలో ని ర్మించబడిన శివాలయంగా చెప్పబడుతున్న ఇక్కడ పార్వతీ,పరమేశ్వరుల కల్యాణాన్ని భక్తులు ఆనందోత్సాహాల మధ్య జరిపించారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాగుర్ల



టేకుమట్ల : కేక్ కట్ చేస్తున్న ఎస్సై, ప్రజాప్రతినిధులు

ములుగు రూరల్ : ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను మండలంలోని మహ్మద్‌గౌస్‌పల్లిలో ఆరె కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ ముఖ్య అతిథులుగా హాజరై శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శివాజీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్, ఉపాధ్యక్షుడు రాజేష్, చందర్‌రావు, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చిరంజీవి, కుడతల రమేష్, యువరాజు, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో శోభాయాత్ర**

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శోభాయాత్ర నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రామాలయం నుంచి జాతీయ రహదారిపై పోలీస్‌స్టేషన్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొత్త సురేందర్, గాదం కుమార్, బాణాల రాజ్‌కుమార్, రవింద్రాచారి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: ఛత్రపతి శివాజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను కొనసాగించాలని ఎస్సై చల్ల రాజు అన్నారు. శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఆరె క్షత్రియ సంఘం మండల అధ్యక్షుడు కొడగాని మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల కిష్టారావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై హాజరై మాట్లాడారు. 16 సంవత్సరాల వయస్సులోనే కత్తి పట్టి యుద్ధం చేసిన వీరుడన్నారు. అతడి రాజ్యంలో ప్రజలకు కష్టాలు రాకుండా స్త్రీల క్షేమం కోరుతూ ప్రత్యేక స్థానాన్ని కల్పించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, సర్పంచ్ గునిగంటి మహేందర్, ఆరె క్షత్రియ సంఘం నాయకులు అంబీరు మహేందర్, బొంపెల్లి కిష్టారావు, కొడగాని నవీన్, మైనాల కిషన్‌రావు గోవిందం, రవింద్ర, రాజమౌళి, నాగులు, సురేష్, రాజు, సంతోష్, అంబీరు రాజు పాల్గొన్నారు.

టేకుమట్ల(రేగొండ): ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతీని రేగొండ మండల కేంద్రంలో పాటు, గోరికొత్తపల్లిలో ఆరెక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెక్షత్రియ సంఘం నాయకులు హింగె మహేందర్‌జీ, మటిక సంతోష్, మోహన్‌రావు, తిరుపతి, శ్రీనివాస్, రాహుల్, కిషన్ రావు, రాజు, బాబురావు, సంతోష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

**ఛత్రపతిని స్ఫూర్తిగా తీసుకోవాలి**

కాటారం: ఛత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతిని మండల కేంద్రంలో గారెపల్లి యువత ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ.. ఛత్రపతి జీవితం ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో చీమల రాజు, కొట్టె సతీశ్, తొంబర్ల రాజేంద్రప్రసాద్, పసుల రాంచంద్రం, పున్నం రమేష్, సుమన్, రాజబాబుగౌడ్, పసుల సందీప్, గుండ్లపల్లి అశోక్, గోనె సాయి, నజీర్, బషీర్, అస్రాఫ్, అడువాల అఖిల్, వేముల వాసిన్, పోటు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: ఛత్రపతి శివాజీ జయంతిని మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరె కులస్తులు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. శివాజీ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మోర్తాల రాజేందర్ మాట్లాడుతూ.. శివాజీ మొగల్ పాలకులను తరిమికొట్టి సువిశాలమైన మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి హైందవ ధర్మ పరిరక్షణకు ఎన్నో యుద్ధాలను జయించి వీరుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, జిల్లా, మండల నాయకులు రవీందర్, శంకర్‌రావు, సాంబశివరావు, లింగారావు, సాంబయ్య, శ్రీనివాస్, రాజీరు, రాజు, రాజేశ్వరరావు అంబిరు వీరస్వామి వజీరు వీరస్వామి, చందర్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో నాగుల సంతోష్, రేవెల్లి నాగరాజుల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంతరాష్ట్ర వంతెన నుంచి గ్రామంలోని ఇప్పలబోరు వరకు ర్యాలీ నిర్వహించి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. వారివెంట గ్రామ యువత, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కాటారం/మల్హర్: పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంథనిలోని ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో నేడు(సోమవారం) నిర్వహించనున్నట్లు మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్ వంగళ రాజేంద్రాచారి, బీఆర్ఎస్ మల్హర్ మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్ వేర్వేరు ప్రకటనలో కోరారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మెగాజాబ్ మేళా ద్వారా 40 ప్రముఖ కార్పొరేట్ కంపెనీలకు చెందిన వారు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. 7వ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న నిరుద్యోగులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగావకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.

## పాలకమండలి సభ్యుడికి సన్మానం



కాటారం: కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ పాలకమండలి సభ్యుడిగా నియమితులైన మండల కేంద్రానికి చెందిన అనంతుల రమేష్ బాబును గారెపల్లి యూత్ సభ్యులు ఆదివారం సన్మానించారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యుడు చీమల రాజు, కొట్టె సతీశ్, పున్నం సుమన్, రాజేంద్రప్రసాద్, పసుల సందీప్, దేవేందర్, సంతోస్, నజీర్ పాల్గొన్నారు.

## నియామకం

కాటారం: రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) ఏరియా కమిటీని కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హర్, పలిమెల మండలాల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మండల కేంద్రంలోని వివేకనంద పాఠశాలలో ఆదివారం నియమించారు అధ్యక్షుడిగా కొట్టె శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా రేగటి రాజబాబు, కోశాధికారిగా బుర్ర వెంకటేశ్వర్లుగౌడ్, ఉపాధ్యక్షుడిగా సుభాష్, సంయుక్త కార్యదర్శిగా రాజును ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు కరస్పాండెంట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగుల దేవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చీర్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ఎన్నికల పరిశీలకులిగా వ్యవహరించారు. నూతన కమిటీ ఎన్నికపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రమాదకరంగా రహదారి



కోతకు గురైన రోడ్డు

కాటారం: మండలంలోని ఒడిపిలవంచ నుంచి జాదరావుపేటకు వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా ఉంది. వర్షాకాలంలో కురిసిన వర్షాలకు రోడ్డు కోతకు గురైంది. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా వెళ్లిన ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు చేయాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

చిట్యాల: మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సీ) గ్రామానికి చెందిన పుల్లా నరేష్ ఇటీవల మృతి చెందాడు. అతడితో కలిసి పదోతరగతి చదువుకున్న స్నేహితులు బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి రూ.20,500 ఆర్థిక సాయం అందజేశారు. కట్కూరి నరేందర్, లాండే శివ, మేడిపల్లి శ్రీను, మునుపూరి రవీందర్, కుమారస్వామి, తూముల ప్రసాద్, పుల్ల సతీష్, పులి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా అంబేడ్కర్ యువజన సంఘం మండల కమిటీ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య, బొడ్డు ప్రభాకర్, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

# పనులపై పర్యవేక్షణ కరువు

● రోడ్డు నిర్మాణ పనులకు రూ.1.90 కోట్లు మంజూరు
● పట్టించుకోని అధికారులు
● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



చీపురుదుబ్బ రోడ్డుకు ఇరువైపులా పోసిన సుద్దమట్టి

మంగపేట : మండలంలోని చీపురుదుబ్బ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్న తీరు చూస్తుంటే పనులను పర్యవేక్షించాల్సిన ఆర్‌అండ్‌బీ అధికారులు అసలు ఉన్నారా లేరా అనే సందేహం కలుగుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. ఏటూరునాగారం -బూర్గంపాడు ప్రధానరోడ్డు నుంచి వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధిలోని కొత్తచీపురుదుబ్బ వరకు గల 2.05 కిలోమీటర్ల రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా సుమారు రూ 1.90 కోట్ల (ఎల్‌డబ్ల్యూఈ) నిధులను మంజూరు చేసింది. ఆయా పనులను టెండర్ ద్వారా దక్కించుకున్న గుత్తేదారు 15 రోజుల క్రితం రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించాడు. రోడ్డు వెడల్పులో భాగంగా ఇరువైపుల నాణ్యత ప్రమాణాలతో కూడిన మట్టి (మొరం)తో నింపాలనే నిబంధనలు ఉండగా సంబంధిత గుత్తేదారు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రోడ్డుకు సమీపంలోని చెరువులోని సుద్ద మట్టిని తీసుకువచ్చి రోడ్డు వెడల్పు పనులు చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాసిరకం మట్టితో రోడ్డు వెడల్పు పనులు చేస్తున్నా సంబంధిత అధికారులు ఏ మాత్రం స్పందించక పోవడం వెనుక అంతర్యం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై తాము ఆర్‌అండ్‌బీ అధికారులకు ఫోన్ చేసి చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై వివరణ అడిగేందుకు ఆర్‌అండ్‌బీ డీఈ రఘువీర్‌ను ఫోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించలేదు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం



సర్టిఫికెట్‌ను అందజేస్తున్న సర్పంచ్ కృష్ణ

ఏటూరునాగారం : రక్తదానం మరొకరికి ప్రాణదానమి రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో వెంకటాపురం(కె) గ్రామానికి చెందిన చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడుతూ మండల కేంద్రంలోని రక్తనిధి కేంద్రంలో రక్తం నిల్వలు లేవని తనకు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు చేయూత ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. 15 యూనిట్ల రక్తదానం చేసి రక్తనిధి కేంద్రానికి అందజేశామన్నారు. ఈ సందర్భంగా చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ ఇన్‌చార్జ్ ఖాజాపాషా, చిడెం సాయితేజ, నరెడ్ల సాయికృష్ణ, వహిద్, రక్తనిధి కేంద్రం సిబ్బంది మురళి పాల్గొన్నారు.

## 28 నుంచి రెక్కల రామక్క జాతర



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కొమరం వంశీయులు

మంగపేట: ఈనెల 28 నుంచి సాయంత్రం 7 గంటల నుంచి కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర ప్రారంభం కానునున్నట్లు కొమరం వంశీయుడు కొమరం నర్సయ్య తెలిపారు. మండలంలోని రాజుపేటలో జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన నర్సయ్య మాట్లాడుతూ కొమరం వంశీయుల ఇలవేల్పు రెక్కల రామక్క దేవుడు జాతరను బద్రా కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మర్కోడు పంచాయతీ పరిధిలోని పెద్దూరులో ప్రతిఏటా ఆదివాసీ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల పద్దతిలో జాతర నిర్వహించడం తమ పూర్వీకుల నుంచి అనవాయితీగా వస్తుందన్నారు. మార్చి 01న మధ్యాహ్నం 3 గంటలకు ఎదురుకొలువు, సాయంత్రం 6 గంటలకు దేవత గర్భగుడికి చేరుతుందన్నారు. 2న వనదేవత పాండవుల గుట్ట నుంచి గుడికి వస్తుందన్నారు. 3న భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. 4న సాయంత్రం అమ్మవారు గుడి నుంచి గట్టుకు వెళ్లడంతో జాతర ముగుస్తుందన్నారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి అనుగ్రహం పొందాలన్నారు. కార్యక్రమంలో కొమరం వంశీయులు కొమరం మాధవరావు, ఎండం సంజీవ్, జాతర నిర్వాహకులు కొమరం రఘుపతి, నర్సింహారావు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు



మాట్లాడుతున్న చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం తప్పదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ వామపక్ష పార్టీలతో పొత్తులు పెట్టుకుందన్నారు. బీఆర్ఎస్ అండతోనే ఆ పార్టీలు భూపోరాటాలు చేస్తూ నివాస స్థలాలు ఇప్పిస్తామని ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఇళ్లు లేని పేదలకే డబుల్ బెడ్‌రూంలు కేటాయించాలని అన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, పార్టీ అర్బన్ అధ్యక్షుడు పామల మధుసూదన్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, కుమార్, సుధాకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ ఇరుగు పైడి

ములుగు రూరల్ : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ ఈ నెల 22న ఛత్తీష్‌గడ్ నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్నారని పాదయాత్రకు ఎస్సీ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ ఇరుగు పైడి మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ సాధించే వరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి జాతి సిద్ధం కావాలని అన్నారు. ఛత్తీష్‌గడ్ నుంచి భూపాలపట్నం, హైదరాబాద్ వరకు పాదయాత్ర కొనసాగుతుందని ఇరుగు పైడి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కరుణాకర్, మడిపెల్లి శ్యాంబాబు, ముఖేష్, చైతన్య, రాంబాబు, ఆజాద్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టు చేయాలని ధర్నా

మహాముత్తారం: మండలంలోని మీనాజీపేట గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా గద్దెను ఈ నెల 11న కూల్చివేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆ పార్టీ నాయకులు ఆదివారం మండలంలోని యామన్‌పల్లి ప్రధాన చౌరస్తాలో ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న ఇన్‌చార్జ్ ఎస్సై సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకుని ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని త్వరలోనే నిందితులను అరెస్ట్ చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నారు.